

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆలేరు నవంబర్ 1 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రామకృష్ణ విద్యాలయంలో 2010 2011 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా ఆదివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.

వివరాలు 2లో



సోమవారం 02 నవంబర్ 2026 పేజీలు:09

ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

- రాహుల్ గాంధీ నాయకత్వంలో ఢిల్లీలో 'ఓట్ బచావో' -

- దేశ్ బచావో' మహా ధర్నా - తెలంగాణ భవన్‌లో

కాంగ్రెస్ శ్రేణులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం





దేవరకొండ, నవంబర్ 01, (ప్రజా జ్యోతి) :

ప్రజాస్వామ్య వ్యవస్థలు, రాజ్యాంగ సంస్థల స్వతంత్రత, ప్రజల ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో ఆదివారం ఢిల్లీలోని చారిత్రాత్మక రాంలీలా మైదానంలో నిర్వహించిన 'ఓట్ బచావో -- దేశ్ బచావో' మహా ధర్నాలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు, నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆందోళనకు సంఘీభావం తెలిపారు.

వివరాలు 2లో



లైఫ్ స్టార్ హాస్పిటల్ ప్రథమ వార్షికోత్సవం

చింతపల్లి నవంబర్ 01(ప్రజాజ్యోతి)

చింతపల్లి మండలం మాల్ లో నిర్వహించిన లైఫ్ స్టార్ హాస్పిటల్ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బిల్యా నాయక్,కంకణాల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాల్ పరిసర ప్రాంతాల పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ఆసుపత్రి యాజమాన్యం కృషి చేస్తుందన్నారు.

వివరాలు 2లో

చౌటుప్పల్‌లో జోగిని దారుణ హత్య

- చీరలతో కాళ్లు, చేతులు కట్టేసి ముఖంపై తీవ్ర దాడి- అర్ధ కిలో బంగారం, రూ.10 లక్షల నగదు అపహరణ- తెల్లవారుజామున వెలుగులోకి వచ్చిన ఘటన



- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ, డీఎస్పీ

- నిందితుల కోసం ప్రత్యేక పోలీసు బృందాల గాలింపు



చౌటుప్పల్, నవంబర్ 1 (ప్రజా జ్యోతి):

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఆదివారం తెల్లవారుజామున దారుణ హత్య చోటుచేసుకుంది. జోగిని వృత్తి నిర్వహిస్తున్న రాళ్లబండి సుధాకర్ (48) గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో హత్యకు గురయ్యారు. ఇంట్లోనే ఆయనను చీరలతో కాళ్లు, చేతులు కట్టేసి ముఖంపై తీవ్రంగా దాడి చేసి హతమార్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

వివరాలు 2లో

ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ భవన్‌లో సీఎం దిశానిర్దేశం

ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై మహా ధర్నా నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి బాలు నాయక్ పాల్గొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి ఓటుకు సమాన విలువ, గౌరవం ఉండాలని, ఎన్నికల సంఘం ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సీఎం పేర్కొన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.





ఎన్నికల సంఘం తీరుపై కాంగ్రెస్ విమర్శలు


ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటోందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయని, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సార్) ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు, ఓటర్ల పేర్ల తొలగింపుపై సమగ్ర వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ నాయకత్వంలో నిర్వహించిన ఈ ధర్నాలో కాంగ్రెస్ నేతలు నినదించారు.

దేవరకొండ నుంచి భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు దేవరకొండ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండలల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఢిల్లీకి తరలివచ్చారు. ఎమ్మెల్యే బాలు నాయక్ రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి రాంలీలా మైదానంలో జరిగిన మహా ధర్నాలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల కాపాడటం, ప్రతి పౌరుడి ఓటు హక్కును సంరక్షించడం కోసం పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఢిల్లీ మహా ధర్నాలో దేవరకొండ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ద్వారా పార్టీ శ్రేణుల ఐక్యతను చాటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గానికి చెందిన జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

చౌటుప్పల్‌లో జోగిని దారుణ హత్య

మొదటిపేజీ తరువాయి



అనంతరం ఇంట్లో ఉన్న అర్ధ కిలో బంగారం, రూ.10 లక్షల నగదును దుండగులు ఎత్తుకెళ్లినట్లు ఆరోపించారు. ఈ ఘటన పట్టణంలో తీవ్ర కలకలం రేపింది.తెల్లవారుజామున 2 గంటల తర్వాత ఇంటి తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించిన సుధాకర్ మేనల్లుడికి అనుమానం వచ్చింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో చౌటుప్పల్ సీఐ సతీష్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి వెళ్లి పరిశీలించగా సుధాకర్ విగతజీవిగా కనిపించారు. ఆయన కాళ్లు, చేతులు చీరలతో కట్టేసి ఉండటంతో పాటు ముఖంపై తీవ్ర గాయాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు వివరించారు. ఇంట్లోని విలువైన వస్తువులు, నగదు కనిపించకపోవడంతో దోపిడీ కోణంలోనూ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.హత్య విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ ఆకాష్ యాదవ్, డీఎస్పీ పి. మధుసూదన్ రెడ్డి హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇంటిని, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ సభ్యులను అడిగి ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు. హత్య జరిగిన తీరు, ఇంట్లోని వస్తువులు అపహరణకు గురైనట్లు వచ్చిన ఆరోపణలపై ఆరా తీశారు. పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హత్యకు దారితీసిన కారణాలు ఏమిటి? తెలిసిన వ్యక్తులే ఈ ఘాతుకానికి పాల్పడ్డారా? నగదు, బంగారం కోసమే హత్య చేశారా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. పట్టణ నడిబొడ్డున జరిగిన ఈ ఘటన స్థానికంగా భయాందోళనకు గురిచేసింది. పోలీసుల దర్యాప్తులో మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

లైఫ్ స్టార్ హాస్పిటల్ ప్రథమ వార్షికోత్సవం

మొదటిపేజీ తరువాయి



గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న లైఫ్ స్టార్ హాస్పిటల్ యాజమాన్యం వినోద్ కుమార్,శ్రీనివాస్ రావుని అభినందించారు.తక్కువ ఖర్చుతో అన్ని రకాలైన సర్జరీలు చేస్తూ పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు మరింత వైద్య సేవలు అందించాలని,ఆసుపత్రి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం, వైద్య సిబ్బంది,గొడుకొండ్ల సర్పంచి వెంకటయ్య, స్థానిక నాయకులు తదితరులు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మొదటిపేజీ తరువాయి



ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులకు విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆనాడు విద్యార్థులు బండి రాజుల శంకర్, ప్రసాదు ,సిద్దు, ఇప్పటి విద్యార్థులు ఆంజనేయులు, రమేష్ ప్రసాద్ భరత్ సాయిరాం సౌజన్య జ్యోతి చైతన్య సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్..

బీఆర్ఎస్‌లోకి ఉప సర్పంచ్, వార్డు సభ్యులు

- కరువు వస్తే చేతులెత్తేసిన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారు
- కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో పూర్తిగా విఫలం
- ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదు. ప్రభుత్వ ముందస్తు చర్యల లోపం వల్ల ఏర్పడిన పరిస్థితి
- ఆరు నెలల ముందే ఎల్‌నినో ప్రభావంపై హెచ్చరికలు వచ్చినా చర్యలు శూన్యం
- దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ, నవంబర్ 01, (ప్రజా జ్యోతి) :

కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం అంగడిపేటలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పీఏ పల్లి మండలం నక్కలపెంట తండాకు చెందిన ఉప సర్పంచ్, వార్డు సభ్యులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం. పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.. కరువు పరిస్థితులు వస్తాయని తెలిసినా ముందస్తు చర్యలు చేపట్టకుండా, రైతులకు, ప్రజలకు భరోసా కల్పించడంలో విఫలమైన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని గుర్తుచేశారు. కరువు వస్తోందని, తాగునీటికి కూడా ఇబ్బందులు ఎదురవుతాయని ప్రజలను భయాందోళనలకు గురిచేయడం కోసమేనా ప్రజలు ముఖ్యమంత్రిని ఎన్నుకున్నారని ప్రశ్నించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించడం సహజమేనని, అయితే వాటిని ఎదుర్కొనేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించి ప్రజలకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.ఆరు నెలలుగా ఎల్‌నినో ప్రభావంపై ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఈ కాలంలో కరువు నివారణకు తీసుకున్న ముందస్తు చర్యలేమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. గోదావరి, కృష్ణా నదుల్లో నీరు అందుబాటులో ఉన్నప్పుడే ఎందుకు ఎత్తిపోలేదని, ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీటి నిల్వలను ఎందుకు పెంచుకోలేదని ప్రశ్నించారు. అందుబాటులోకి వచ్చిన నీటిని సమర్థవంతంగా వినియోగించి రాష్ట్రాన్ని కరువు బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముందస్తు ప్రణాళికలతో నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించి రైతులకు సాగునీరు అందించేవారని, విద్యుత్ కోతలు లేకుండా చర్యలు తీసుకునేవారని పేర్కొన్నారు. బొగ్గు నిల్వలు తగ్గుతున్నాయని, విద్యుత్ సంక్షోభం వచ్చే అవకాశం ఉందని హెచ్చరికలు వస్తున్నప్పటికీ ప్రభుత్వం ఎందుకు అప్రమత్తం కావడం లేదని నిలదీశారు.ఎల్‌నినో ప్రపంచవ్యాప్త సమస్య అయినప్పుడు పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు ఎలా ఉన్నాయో, తెలంగాణలో రిజర్వాయర్లు ఎందుకు వెలవెలబోతున్నాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు. కరువు పేరుతో వ్యవసాయానికి నీరు అందించలేమని ముందుగానే చేతులెత్తేయడం రైతులను సంక్షోభంలోకి నెట్టడమేనని విమర్శించారు.కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు నీటి నిల్వలు, విద్యుత్ సరఫరా,ప్రత్యామ్నాయ పంటలు, పశుగ్రాసం, ఉపాధి హామీ పథకం వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. బియ్యం ధరలు పెరిగి సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదన్నారు.కరోనా సమయంలో కేసీఆర్ ప్రభుత్వం వలస కూలీలను సైతం తెలంగాణ బిడ్డలుగా భావించి ఆదుకుందని గుర్తుచేశారు. కేసీఆర్‌పై విమర్శలు చేయడానికి చూపిస్తున్న శ్రద్ధలో కనీసం కొంతైనా రైతులకు నీళ్లు అందించడం, కరువు నివారణ చర్యలు చేపట్టడంపై చూపించాలని హితవు పలికారు. కరువు వస్తుందని తెలిసినా ముందస్తు చర్యలు తీసుకోలేని ప్రభుత్వం ప్రజలకు ఏ విధంగా అండగా నిలుస్తుందని ప్రశ్నించారు.

బీఆర్ఎస్‌లో చేరిన వారు:

ఉప సర్పంచ్ అంగోతు మునియా, వార్డు సభ్యులు కేతావత్ హరియా, మేగావత్ కిషన్, కేతావత్ మంగ్తా, ముడావత్ బాలా, మేగావత్ హనుము బావాజీ, మేగావత్ కృష్ణ, కేతావత్ సంతోష్, జాతవత్ రాజా, జాతవత్ నాగేష్, కేతావత్ కుమార్, అంగోతు రమేష్, ముడావత్ శ్రీనివాస్ తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెల్లుగురి వల్లపు రెడ్డి, సర్పంచులు కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, రైనబోయిన శ్రీను, ఆడెపు నగేష్, రమావత్ కిషన్, అర్వపల్లి నర్సింహ, తోటకూరి పరమేష్, బొడ్డుపల్లి మహేందర్, రమావత్ శ్రీను, రమావత్ దామోదర్, అనిల్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ శ్రేణులతో మమేకమై ఆత్మీయంగా ముచ్చటించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

టీ స్టాల్ వద్ద నాయకులు, కార్యకర్తలతో సరదాగా మాటామంతి

దేవరకొండ, నవంబర్ 01, (ప్రజా జ్యోతి) :



దేవరకొండ రాజకీయాల్లో నిత్యం ప్రజలు, పార్టీ శ్రేణులతో మమేక మవుతూ ముందుకు సాగుతున్న దేవరకొండ మాజీ శాసనసభ్యుడు రమావత్ రవీంద్ర కుమార్ పట్టణం లోని మల్లయ్య టీ స్టాల్ వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్య కర్తలతో ఆత్మీయంగా ముచ్చ టించారు.ఈ సందర్భంగా టీ తాగుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సరదాగా సంభాషించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ, గత అనుభవాలను గుర్తుచేసుకుంటూ కొద్దిసేపు ఆహ్లాదకరమైన వాతావరణంలో గడిపారు. ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా సాధారణంగా అందరితో కలిసిమెలిసి మాట్లాడటంతో అక్కడ ఆత్మీయ వాతావరణం నెలకొంది.మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ తమ మధ్యకు వచ్చి ఆప్యాయంగా పలకరించడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీ స్టాల్ వద్ద నాయకులు, కార్యకర్తల మధ్య సందడి నెలకొంది.ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆపదలో అండగా నిలిచిన కౌన్సిలర్లు.. "50 వేల సాయం"

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 1 (ప్రజాజ్యోతి):



కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని చాటుతూ భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు ఉదారతను చాటుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చేనేత కార్మికుడి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించి మానవత్వాన్ని చాటు కున్నారు. మున్సిపాలిటీలోని 9వ వార్డుకు చెందిన జోగు శ్రీనివాస్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. వైద్య ఖర్చులు కుటుంబానికి భారంగా మారిన నేపథ్యంలో, ఆయనకు అండగా నిలిచేందుకు పోచంపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు ముందుకొచ్చారు. తమ వంతు సహకారంగా రూ. 50 వేల ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఆపదలో ఉన్న సమయంలో అందిన ఈ ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి కొంత ఊరటనిచ్చింది. కష్టకాలంలో తమకు అండగా నిలిచిన కౌన్సిలర్లకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జినుకుల లావణ్య యాదగిరి, పెద్దల చక్రపాణి, శ్రీరామ్ మంజుల లింగస్వామి యాదవ్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు తదితరులు పాల్గొన్నారు.

నేడు మోతె మండలానికి ఎమ్మెల్యే రాక మూడు గ్రామాల్లో పరామర్శలు..

- విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొననున్న ఎమ్మెల్యే

మోతె నవంబర్1(ప్రజాజ్యోతి):

కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సోమవారం మోతె మండలంలో పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు రాయికుంట తండాలో భూక్య బిచ్య కుటుంబాన్ని పరామర్శిస్తారు. 11:30 గంటలకు రాందాస్ తండాలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భూక్య దస్రు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు రాంపురం తండాలో అనారోగ్యంతో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొర్ర రాములు నాయక్‌ను పరామర్శిస్తారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి కోరారు.



టు వీలర్ మెకానిక్ లను ప్రభుత్వం ఆదుకోవాలి

భువనగిరి,నవంబర్ 1(ప్రజాజ్యోతి)

కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు మెకానిక్ లను అసంఘటిత కార్మికులుగా గుర్తించి,మెకానిక్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలనితెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుతోడేటి బాబుఅన్నారు.ఆదివారం యాదాద్రి భువనగిరిజిల్లా కేంద్రంలోని,తెలంగాణ రాష్ట్ర,అల్ టూ-వీల్లర్స్ మెకానిక్ వెల్ఫ్ ర్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుతోడేటి బాబు మాట్లాడు తూటూ వీలర్ మెకానికు లమైన,మేము చాలీచాలని ఆదాయంతో కుటుంబాలను పోషిం చుకోలేక దుర్భారమైన జీవితాలను గడుపు తున్నామని అదేవిధంగా వృత్తిలో భాగంగా ఆయిల్ గ్రీస్,పెట్రోల్ పొగవలన మేము త్వరగా అనారోగ్య పాలై అవస్థలుపడుతు న్నాము.దీనకి ఖరీదైన వైద్యంచేయించుకునే స్థితిలో మా మెకానిక?్ని లేరు.ఎవరైనా మెకానికులు ఇబ్బంది పడుతున్న వారిని ఆదుకునే నాధుడు లేడు ఉన్నంతవరకు మెకానిక్ పని చేసి వృద్ధాప్యం వచ్చిన తర్వాత ఏ పని చెయ్యాలో తెలియక కుటుంబం పోషించలేక వేదన కృంగిపోతున్నామని కావున మా సమస్యలను గుర్తించి ప్రభుత్వం ద్వారా పదివేల పింఛన్ ఇప్పించాలని కోరారు.అదే విధంగా ఆటో మొబైల్ స్పేర్ పార్ట్స్ పై మెకానిక్ కోసం సెస్ పన్ను 3%విధించి మెకానిక్లకు కల్పించాలి. మెకానిక్ షాపునకు ఉచితంగా విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలి.షోరూం నుండి విడుదలైయ్యే కొత్త వాహనాలకు మెకానిక్ కు సెస్పన్ను విధించి ఆ పన్ను ద్వారా సమకూరిన ఆదాయంతో మెకానిక్ కు ప్రత్యేక సంక్షేమ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి. పని చేసే ప్రతి మెకానిక్కు కనీస వేతనాల చట్టం తీసుకురావాలి. హైదరా బాద్లో మెకానిక్ల కోసం వృత్తి విద్యా కోసం శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలి.దీని కోసం ఒక ఎకరం స్థలం కేటాయించి ప్రభుత్వం ద్వారా ఒక భవనాన్ని నిర్మించి ఇవ్వాలి. కొత్త టెక్నాలజీతో వచ్చే వాహనాలను కంప్యూటర్ ద్వారా రిపేర్ చేయుటకు మెకానిక్లకు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలి. మెకానిక్ షాపుల ఏర్పాటు చేసుకోవడానికి మెకానిక్స్ సబ్సిడీ కూడిన రునాలు మంజూరు చేయాలి. జిల్లాలతో పాటుగా మండలాన్ని,ఒక యూనిట్గా పరిగణించి ప్రతి మండల కేంద్రంలో మెకానిక్ల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించాలి.ప్రతి జిల్లాలో మండలాలలో టూవీలర్ మెకానిక్



కోసం "ఆటోనగర్" ఏర్పాటు చేయాలి. నిరక్షరాస్యత, పేదరికంలో మగ్గుతున్నవారే మెకానిక్లుగా మారు తున్నారు.కాబట్టి విద్యార్హతతో సంబంధం లేకుండా ఆధార్కార్డుతో మెకానిక్లకు డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జిల్లా మరియు మండలాల ప్రెసిడెంట్లు మరియు సెక్రెటరీలు, బాడీమెంబర్స్, మెకానిక్ సోదరులు ఉ సర్వో ఆయిల్ కంపనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలన

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 1 (ప్రజాజ్యోతి):

పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నవంబర్ 16 నుంచి డిసెంబర్ 27 వరకు 41 రోజుల మండల పూజలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతిరోజూ గణపతి హోమం, అభిషేకాలు, పడిపూజలతో పాటు అన్నప్రసాద వితరణ చేపట్టనున్నారు. డిసెంబర్ 3 నుంచి 7 వరకు కేరళ తాంత్రికులచే స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా అయ్యప్ప భక్త సమాజం ట్రస్ట్ గౌరవ చైర్మన్ అజిత్ వర్మ దేవాలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ట్రస్ట్ నిర్వాహకులు కోరారు. వ్యవస్థాపక అధ్యక్షులు రాపోలు రామచంద్రం, అధ్యక్షులు రాపోలు జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, కోశాధికారి చిలువేరు బాలనర్సింహ, జెల్ల వెంకటేశం, మేనేజర్ మసనం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



రాఘవాపురం ఎక్స్ రోడ్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం

మోతె నవంబర్ 1(ప్రజా జ్యోతి):

వరంగల్--ఖమ్మం--నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు కార్యక్రమాన్ని మోతె మండలంలోని రాఘవాపురం ఎక్స్ రోడ్‌లో నిర్వహించారు.కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు, జిల్లా పార్టీ నాయకులు ఏలూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ మద్ది మధుసూదన్ రెడ్డి, భల్లుతండా మాజీ సర్పంచ్ భూక్యా గాంధీ, మాజీ ఉపసర్పంచ్ కారింగుల కమలాకర్ గౌడ్, 7వ వార్డు సభ్యుడు మండవ రాము, భల్లుతండా గ్రామశాఖ అధ్యక్షుడు భూక్యా మల్సూర్, పాలకూరి లింగయ్య, బత్తిని క్రాంతి కుమార్, బొర్రాజు లింగయ్య, శ్రీమాన్ చారి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



దివంగత సునీత జ్ఞాపకార్థం అన్నదానం

గరిడేపల్లి,నవంబర్ 01(ప్రజా జ్యోతి):

రాయినిగూడెం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ దివంగత ధరావతు సునీత జన్మదినాన్ని పురస్కరించుకుని కోదాడలోని శనగల రాధాకృష్ణ స్వచ్ఛంద సేవా సంస్థ అనాథాశ్రమంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గరిడేపల్లి మండల ఫీల్డ్ అసిస్టెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ సైదాబీ రంజాన్ ఆధ్వర్యంలో అప్పన్నపేట ఫీల్డ్ అసిస్టెంట్ బచ్చలకూరి సతీష్ బాబు అనా థాశ్రమ చిన్నారులకు భోజనం ఏర్పాటు చేశారు.దివంగత సునీత జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం చేపట్టడం పట్ల ఆశ్రమ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేసి నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమం లో ఏపీఓ సురేష్,ఫీల్డ్ అసిస్టెంట్లు సుధాకర్,రమాదేవి,వెంకట్ రెడ్డి, బానోతు పున్నం,స్వామి దాసు, మేకపోతుల సరిత,ఎల్లమ్మ, అనిత, గోపినాథ్, శ్రీను,సుజాత తదితరులు పాల్గొన్నారు.



కుక్కలతో భయం.. భయంతో బతుకులు

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 01 (ప్రజాజ్యోతి)



పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. రోడ్లపై గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, మహిళలు ఒంటరిగా బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. రాత్రివేళల్లో వీధుల్లో నడవాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉదయం వాకింగ్‌కు వెళ్లేవారు, ద్విచక్ర వాహనదారులు కుక్కల దాడుల భయంతో ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఏ కుక్క వెంటపడుతుందో, ఎప్పుడు దాడి చేస్తుందో తెలియని పరిస్థితి.కుక్కల బెడదపై ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ముందుగానే మున్సిపల్, మండల అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.



సేవా గుణంలో సాటిలేని వ్యక్తి.. ప్రదీప్ కుమార్

- సీనియర్ న్యాయవాది జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ
- న్యాయసేవతో పాటు సామాజిక సేవలోనూ ప్రత్యేక గుర్తింపు

మోతె నవంబర్1(ప్రజా జ్యోతి):

ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ.. న్యాయసేవతో పాటు సామాజిక సేవలోనూ తనదైన గుర్తింపు పొందిన సీనియర్ న్యాయవాది పొదిల ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలు ఆదివారం మోతె మండలంలోని రాఘవపురం ఎక్స్‌రోడ్డుతో పాటు పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, స్నేహితులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అన్నా అని పిలిస్తే నేనున్నానంటూ భరోసా ఇచ్చే ప్రదీప్ కుమార్ ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని స్నేహితులు కొనియాడారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి సైతం తనవంతు సహాయం అందిస్తూ, గ్రామాభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటూ న్యాయ, సామాజిక సేవలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మద్ది మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మూడు కృష్ణ, శ్రీలక్ష్మి ప్రసన్న ఎలక్ట్రికల్ బొర్రాజు మల్లయ్య, సామ ప్రభాకర్ రెడ్డి, బత్తిని కనకయ్య, మండవ రాము, గుండాల సైదులు, పజ్జురి ప్రవీణ్, బత్తిని శ్రీకాంత్, బత్తిని క్రాంతి తదితరులు పాల్గొన్నారు.





ప్రజా సమస్యలు గాలికి.. కాంట్రాక్టులకే ప్రాధాన్యం!

- కేజీబీవీలో పురుగుల అన్నం.. విద్యార్థులకు కనీస వసతుల కరువు

- అసంపూర్తిగా 100 పడకల ఆసుపత్రి.. ప్రభుత్వ దవాఖానలో మందుల కొరత

- భూనిర్వాసితులకు పరిహారం హామీ ఏమైంది?

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్, నవంబర్ 1 (ప్రజా జ్యోతి)

మునుగోడు నియోజకవర్గంలో ప్రజా సమస్యలు పేరుకు పోతున్నప్పటికీ సఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వాటిని పట్టించుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆదివారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి చౌటుప్పల్‌లోని కేజీబీవీ గురుకుల పాఠశాల, ఇండోర్ స్టేడియం, రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,...కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు పురుగుల అన్నం పెడుతున్నారని, కనీస బాత్రూమ్ సౌకర్యాలు కూడా లేక విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం



నిధులు మంజూరు చేసినప్పటికీ భవన నిర్మాణం పూర్తికాకపోవడంతో విద్యార్థులు ఇరుకు గదుల్లో చదువుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అలాగే, 100 పడకల ఆసుపత్రి నిర్మాణం నిధుల కొరతతో అసంపూర్తిగా నిలిచిపోయిందని, ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం మందులు కూడా అందుబాటులో లేకపోవడంతో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.ఆర్ఆర్ఆర్ భూనిర్వాసితులకు దివిస్ పరిశ్రమ నుంచి నష్టపరిహారం ఇప్పిస్తామని ఇచ్చిన హామీని ఎమ్మెల్యే నిలబెట్టుకోవడం లేదని, అర్హులైన బాధితులను గుర్తించకుండా కాలయాపన చేస్తున్నారని



విమర్శించారు. చౌటుప్పల్ మండలంలో సీఎస్ఆర్ నిధులు సైతం పక్కదారి పడుతున్నాయని ఆరోపించారు. మునుగోడు అభివృద్ధి కోసం పోటీ చేశానని చెప్పుకునే ఎమ్మెల్యే, ప్రస్తుతం మంత్రి పదవి మరియు కాంట్రాక్టులపైనే ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని మండిపడ్డారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ద్వారా నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయవచ్చనిగా అని ఎద్దేవ చేశారు.అనంతరం తంగడపల్లి క్రాస్‌రోడ్డు వద్ద జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. రోడ్డు మూసివేత కారణంగా అంబులెన్స్‌లు, అత్యవసర వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని తెలిపారు. తక్షణమే తాత్కాలికంగా రోడ్డును తెరిచి వాహనాల రాకపోకలకు అవకాశం కల్పించాలని ట్రాఫిక్ సీఐని కోరారు. ఒకవేళ రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించకపోతే వెయ్యి మందితో చౌటుప్పల్‌లో భారీ ధర్నా చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చింతల దామోదర్‌రెడ్డి, బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, నిరంజన్‌గౌడ్, తాడూరు పరమేష్, పూజారి యాదయ్య, గడ్డం రాజారత్నం, కోయ్యడ శేఖర్‌గౌడ్, సుర్వి మల్లేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యం!

- రూ.3.80 లక్షలతో శాంతినగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు

హాలియా,నవంబర్1(ప్రజా జ్యోతి)

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని హాలియా 9వ వార్డు కౌన్సిలర్ చేరుపల్లి ముత్యాలు అన్నారు.ఆదివారం 9వ వార్డు పరిధిలోని శాంతినగర్‌లో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.3.80 లక్షల వ్యయంతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా జరుగుతున్నాయా లేదా అని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి సహకారంతో,మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి సమన్వయంతో వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే శాంతినగర్ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే రాకపోకల ఇబ్బందులు తొలగుతాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతూ, వార్డులో మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని కౌన్సిలర్ ముత్యాలు స్పష్టం చేశారు.



జడ్.పి.హెచ్.ఎస్ ఎల్లారెడ్డిగూడెం -- 2002 టెన్త్ క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నార్కట్ పల్లి, నవంబర్ 1 (ప్రజా జ్యోతి):

చదువుకున్నరోజులు మధుర జ్ఞాపకాలు... కలిసి గడిపిన క్షణాలు మరపురాని అనుభూతులు... కాలం మారినా, వయసు పెరిగినా మన మధ్య ఉన్న స్నేహబంధం మాత్రం ఎప్పటికీ మారదని ఓకే బడిలో చదివి, ఒకే బెంచిపై కూర్చొని, ఎన్నో అల్లరి జ్ఞాపకాలను పంచుకున్న 2002 పదో తరగతి మిత్రులందరూ ఇన్ని సంవత్సరాల తర్వాత మళ్లీ ఒక్కచోట చేరడం ఎంతో ఆనందదాయకమని, నాటిబాల్య స్నేహాలను గుర్తుచేసుకుంటూ, నవ్వులు పంచుకుంటూ, ఆత్మీయ పలకరింపులతో ఈ సమ్మేళనాన్ని ఒక మధుర జ్ఞాపకంగా మార్చుకోవడం అభినందనీయం.మాజీ సర్పంచ్ బాలకృష్ణ మాట్లాడుతూ... తన మిత్రులకు ఎప్పుడు ఏ సహాయమైనా ఎల్లవేళలా నేను అందుబాటులో ఉంటూ అని ..ఎల్లవేళలా నేను నా సహాయం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో దాసోజు కోటి. శాంతి కుమార్. యాదగిరి. సతీష్ మల్లేష్. లింగస్వామి. రామలింగయ్య .పరమేష్. దాసు. యాదగిరి .రాములు .లింగస్వామి. పోలగోని శేఖర్. మధు .నాగరాజు రవి. ఉపేందర్. లక్ష్మయ్య .బుచ్చిరెడ్డి .రవీందర్ రెడ్డి సైదిరెడ్డి .యాదగిరి రెడ్డి పాల్గొన్నారు.





గంజాయి ముఠా గుట్టురట్టు.. కోదాడలో 150 కిలోల సరుకు సీజ్!

- ఇద్దరు నిందితులు అరెస్ట్.. ముగ్గురు పరారీ

- హోండా సిటీ కారులో గంజాయి అక్రమ రవాణా.. పోలీసులను చూసి వేగంగా దూసుకెళ్లిన కారు

- రూ.15 వేల నగదు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం - డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి

కోదాడ టౌన్ నవంబర్ 01 (ప్రజా జ్యోతి)

గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును కోదాడ టౌన్ పోలీసులు రట్టు చేశారు. హోండా సిటీ కారులో భారీగా గంజాయిని తరలిస్తుండగా పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఇద్దరు నిందితులను పట్టుకున్నారు. వారి నుంచి సుమారు 150 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉండటంతో వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఆదివారం కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఈశ్వర్, శివప్ప, ఒడిశా రాష్ట్రానికి చెందిన రాజు కలిసి గంజాయిని అక్రమంగా కొనుగోలు చేసి వివిధ ప్రాంతాలకు రవాణా చేసి విక్రయించడం ద్వారా భారీగా డబ్బు సంపాదించాలని కుట్ర పన్నారు. ఇందుకోసం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సెల్వ సూర్య, రాజగౌడన్ మురుగన్‌లను తమ అక్రమ వ్యాపారంలోకి దించారు. ప్రతి ట్రిప్పుకు ఒక్కొక్కరికి రూ.20 వేలతో పాటు గంజాయి విక్రయించిన తర్వాత అదనంగా రూ.30 వేల చొప్పున చెల్లిస్తామని ఆశ చూపారు. ఇందుకోసం ఖూా 03 వీజీ 4712 నంబరు గల హోండా సిటీ కారును ఏర్పాటు చేసి రాజమండ్రి నుంచి బెంగళూరుకు గంజాయిని తరలించే బాధ్యత అప్పగించారు.

నెల రోజుల క్రితమే మరోసారి రవాణా..

సుమారు నెల రోజుల క్రితం కూడా సెల్వ సూర్య, రాజగౌడన్ మురుగన్‌లు ఇదే తరహాలో 27 గంజాయి ప్యాకెట్లను రాజమండ్రి నుంచి బెంగళూరుకు తరలించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. తిరిగి గంజాయి రవాణాకు అంగీకరించిన వీరిద్దరూ అక్టోబర్ 29న కర్ణాటక నుంచి బయలుదేరి 30వ తేదీ రాత్రి రాజమండ్రికి చేరుకున్నారు. అక్టోబర్ 31న ఒడిశా నుంచి రాజు తీసుకొచ్చిన 62 ప్యాకెట్లలోని సుమారు 150 కిలోల గంజాయిని కారులో లోడ్ చేసుకున్నారు. అనంతరం బెంగళూరుకు బయలుదేరారు.అక్రమ



గంజాయి రవాణాపై నిఘా ఉంచిన పోలీసులు అక్టోబర్ 31న చీన-65పై కోదాడ పట్టణ శివారులోని దుర్గాపురం క్రాస్ రోడ్ సమీపంలో అనుమానాస్పదంగా వస్తున్న హోండా సిటీ కారును గుర్తించి ఆపేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులను గమనించిన కారు డ్రైవర్ సెల్వ సూర్య వేగంగా వాహనాన్ని నడుపుతూ తప్పించుకునేందుకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన పోలీసులు కారును వెంబడించి కమ్మ కాకతీయ ఫంక్షన్ హాల్ సమీపంలో అడ్డగించారు. అనంతరం కారులో ఉన్న సెల్వ సూర్య, రాజగౌడన్ మురుగన్‌లను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా భారీగా గంజాయి బయటపడింది.మధ్యవర్తుల సమక్షంలో కారులో ఉన్న 62 ప్యాకెట్ల సుమారు 150 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రవాణాకు ఉపయోగించిన హోండా సిటీ కారు, రూ.15 వేల నగదు, రెండు మొబైల్ ఫోన్లను సీజ్ చేశారు. ఈ కేసులో సెల్వ సూర్య, రాజగౌడన్ మురుగన్ లను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు డీఎస్పీ తెలిపారు.

ముగ్గురు పరారీ.. ప్రత్యేక బృందాలతో వేట!



ఈ అక్రమ గంజాయి రవాణా వ్యవహారంలో కర్ణాటకకు చెందిన ఈశ్వర్, శివప్ప, ఒడిశాకు చెందిన రాజు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారి ఆచూకీ కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

డ్రగ్స్‌పై ఉక్కుపాదం.. సమాచారం ఇవ్వండి

జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కోదాడ టౌన్ పోలీసులు మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు నిరంతరం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నారని డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. డ్రగ్ ఫ్రీ సొసైటీ సాధనే లక్ష్యంగా ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గంజాయి విక్రయాలు, వినియోగం, అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ శివశంకర్, ఎస్ఐలు అజయ్ కుమార్, ఉపేందర్ రెడ్డి, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, నవీన్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధిత సర్పంచ్‌కు పరామర్శ..

- మొక్క నాగమ్మ దశదిన కర్మలో

పాల్గొని నివాళులర్పించిన

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి

మోతె నవంబర్1(ప్రజాజ్యోతి):

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మోతె మండలం ఉర్లుగొండ గ్రామ సర్పంచ్ మొక్క వెంకటేశ్వర్లును మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి పరామర్శించారు. అనంతరం స్వర్గీయ మొక్క నాగమ్మ దశదిన కర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు భూక్య బిక్కు, దారమళ్ళ గోవర్ధన్, భూక్య మల్సూర్, హలవత్ స్వామి, లింగయ్య, బర్మావత్ మల్సూర్, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీ పర్యటనలు కాదు.. ప్రజా సమస్యలు పరిష్కరించండి

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 1 (ప్రజాజ్యోతి):

రాష్ట్రంలో ప్రజా సమస్యలను పక్కనపెట్టి సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలకు ప్రాధాన్యత ఇస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలే చంద్రశేఖర్ విమర్శించారు. భూదాన్ పోచంపల్లి మండల, పట్టణ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మేకల రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు డబ్బికార్ సాహేష్, మేకల చొక్కారెడ్డి, చెరుకు వెంకటేశం, మానస మణికంఠ, పల్లెకాడి బసవయ్య, గంజి బసవలింగం, బిక్షపతి చారి, బద్దం వెంకటరెడ్డి, ఏనుగు అలివేలు, నోముల గణేష్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



ప్రజా ప్రభుత్వంతో పేదలకు ఇళ్లు: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

నూతనకల్ . నవంబర్ 01 (ప్రజాజ్యోతి):

మండలంలోని చిల్పకుంట్ల గ్రామంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదేశాల ఆదేశానుసారం ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నూతన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ, గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామానికి చెందిన ఆలకుంట్ల మౌనికకు రూ.32 వేల ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) చెక్కును అందజేశారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల వద్ద ట్యాంకుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కట్ట మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తూ సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఆకాంక్ష విద్యార్థుల ఎంపిక

- అండర్-19 జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటిన అశ్వద్,దినేష్...

హాలియా,నవంబర్ 1(ప్రజా జ్యోతి)

క్రీడారంగంలో ఆకాంక్ష పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుంటూ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. హాలియా పట్టణంలోని ఆకాంక్ష పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు అండర్-19 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు అర్హత సాధించి పాఠశాలతో పాటు పట్టణానికి గర్వకారణంగా నిలిచారు.అక్టోబర్ 28న నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్-19 క్రికెట్ పోటీల్లో ఆకాంక్ష పాఠశాలకు చెందిన పి.అశ్వద్,వి.దినేష్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. తమ ఆటతీరుతో ఆకట్టుకున్న ఈ ఇద్దరు క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో నవంబర్ 3వ తేదీ వరకు మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో వీరు పాల్గొననున్నారు.జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పాఠశాల విద్యార్థుల క్రీడా నైపుణ్యానికి నిదర్శనమని పాఠశాల ప్రిన్సిపాల్ మోదాల రవీందర్ తెలిపారు.విద్యతోపాటు క్రీడలకు సమాన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల్లోని అంతర్గత ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాల నిరంతరం ప్రోత్సాహం అందిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అశ్వద్, దినేష్ అద్భుత ప్రదర్శన కనబరిచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్‌రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు,వైస్ ప్రిన్సిపాల్ ఎం.డి.కరీం,



పీఈటీ ఆవుల చంద్రశేఖర్,ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

నకిరేకల్‌లో దొంగల బీభత్సం.. నిర్మాణంలో ఉన్న ఇళ్లే టార్గెట్!

నల్గొండ నవంబర్ 1 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నకిరేకల్ పట్టణంలో దొంగలు రెచ్చిపోతున్నారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని విలువైన సామగ్రిని అపహరిస్తున్నారు. తాజాగా పట్టణంలోని సంతోష్ నగర్ కాలనీలో చర్చి పక్కన నిర్మాణంలో ఉన్న ఇంట్లో చోరీ జరిగింది.స్థానికంగా పెట్రోల్ బంక్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న ఆకుల శ్రీనివాస్‌కు చెందిన నూతన ఇంట్లో తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి, సుమారు రూ. 1.50 లక్షల నుంచి రూ. 2 లక్షల విలువైన విద్యుత్ వైర్లను అపహరించినట్లు సమాచారం.పట్టణంలోని పలు కాలనీల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కష్టపడి ఇళ్లు నిర్మించుకుంటుంటే, దొంగలు విద్యుత్ వైర్లు, ఫర్నిచర్‌తో పాటు ఇతర విలువైన సామగ్రిని ఎత్తుకెళ్తుండటంతో బాధితులు ఆవేదన చెందుతున్నారు.సమాచారం అందుకున్న నకిరేకల్ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసినట్లు తెలిసింది. చోరీలకు పాల్పడుతున్న నిందితులను గుర్తించి పట్టుకునేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పట్టణంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు నిఘా పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

కావేరి టిఫిన్ సెంటర్ ప్రారంభం

ఆలేరు నవంబర్ 1 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బస్టాండ్ సమీపంలో కావేరి టిఫిన్ సెంటర్ ను మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత





మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బాలమణి భాస్కర్ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు శివ , మరి యమ్మ మార్కు, మాజీ టౌన్ అధ్యక్షుడు ఎజాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి

సోమవారం 02 నవంబర్ 2026

రైతు సంఘం జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

– మాడ్గులపల్లి మండల కేంద్రములో ఎడ్ల బండ్లతో ర్యాలీ

మాడ్గులపల్లి నవంబర్ 1:(ప్రజా జ్యోతి)

రైతు సంఘం జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మాడ్గులపల్లి మండల కేంద్రములో ఆదివారం ఎడ్లబండ్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాల పురిటి గడ్డ నల్లగొండలో మొట్టమొదటి సారిగా అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) 36వ రైతు సంఘం జాతీయ మహాసభలు 2026 నవంబర్ 15, 16, 17, 18 తేదీలలో జరుగుతున్నాయన్నారు.నవంబర్ 15న లక్ష మంది రైతులతో భారీ ప్రదర్శన మరియు నల్లగొండ ఎన్జీ కళాశాల గ్రౌండ్ లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ మహాసభలకు దేశ నలుమూలల నుండి 1500 మంది కాకలుతీరిన రైతు ఉద్యమ నేతలు ప్రతినిధులుగా వస్తున్నారని తెలిపారు.ఈ సభలో ప్రధానంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి వాటి పరిష్కారానికి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించనున్న దన్నారు.ఈ సందర్భంగా నిర్వహించే రైతు సాంస్కృతిక కార్యక్రమాలు, ఎగ్జిబిషన్స్, సెమినార్స్‌లలో వ్యవసాయ శాస్త్రవేత్తలతోపాటు వ్యవసాయరంగంపై అవగాహన కలిగిన అనేక మంది మేధావులు పాల్గొంటారు.ఇటీవల అమెరికా – భారత్ చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం దేశ స్వాతంత్రాన్ని,సార్వభౌమత్వాన్ని తాకట్టు పెట్టే విధంగా ఉన్నది. దీనికి వ్యతిరేకంగా వ్యవసాయరంగం రక్షణ కోసం ఎఐకెయస్ నిరంతర ఉద్యమాలను కొనసాగిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్లచట్టాలకు వ్యతిరేకంగా రద్దయ్యే వరకు జరిగిన సమరశీల పోరాటంలో ఎఐకెయస్ కీలక పాత్ర పోషించింది. ఢిల్లీ రైతు ఉద్యమాన్ని విరమింపచేసే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీల అమలు కోసం ఐక్య పోరాటాలు నడుపుతున్నది. అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ ప్రయివేటీకరణకు, వ్యవసాయ రంగ కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా రైతులను సమీకరించి పోరాటాలను ఎఐకెయస్ చేస్తున్నది. రైతు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధరల గ్యారంటీ చట్టం పార్లమెంటులో చేయాలని పోరాడుతున్నది.తెలంగాణ రాష్ట్రంలో బీడుభూములకు సాగునీరందించే ప్రాజెక్టుల కోసం, పోడు భూములకు పట్టాలు, కౌలు రైతులకు న్యాయం చేయాలని, పంట రుణాలు, నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సరఫరా, నేటికి రుణ మాఫీ అమలు కాని రైతులకు వెంటనే చేయాలని, పెండింగ్ రైతు భరోసా నిధులను ఇవ్వాలని, వరంగల్ రైతు డిక్లరేషన్‌లో కాంగ్రెస్ ప్రకటించిన వాగ్దానాల అమలుకై అనేక రకాల ఆందోళనలను చేస్తున్నాము. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను స్థాపించాలని కోరుతున్నాము.ముఖ్యంగా నల్లగొండ జిల్లాకు ప్రాణప్రదమైన ఎస్ఎల్‌బిసి సొరంగం పనులను త్వరగా పూర్తి చేయాలని, డిండి ఎత్తిపోతల పథకం ద్వారా దేవరకొండ, మునుగోడ్ ప్రాంతాలకు సాగునీరందించాలని, మూసీ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో ఆధునీకరణ కోసం పలు రకాల ఆందోళనలను చేయడం జరుగుతుంది. మూసీనదిపై చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టి కరువు కాటకాలలో నీటి నిల్వలు పెంచటానికి ప్రభుత్వంపై వత్తిడి తేవడానికి కృషి చేస్తున్నది.అంతే కాకుండా జిల్లాలో వేలాది ఎకరాలకు సాగునీరు అందించే చిన్న నీటి పథకాల పూర్తికి రైతుసంఘం పోరాడుతున్నది. సాగర్ ఎడమ కాలువపై ఉన్న లిఫ్టులను ఆధునీకరించి ప్రభుత్వమే నిర్వహించాలని వత్తిడి చేస్తున్నాము. సాగర్, మూసీ డ్యామ్‌లలో పేరుకుపోయిన పూడికను తొలగించుటకు సంఘం పోరాడుతున్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పుల్లెంల శ్రీకర్, దేవి రెడ్డి మల్లారెడ్డి, బూపతి రెడ్డి, నారాయణ రెడ్డి, జూకూరి నాగయ్య, చారి, పతాని శ్రీను, మేడం రవి తదితరులు పాల్గొన్నారు.

